# భూవివాదాల పరిష్కారానికి భూభారతి




## మనోహరాబాద్ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభం

## నాయకులకు, రైతులకు అవగాహన కల్పించిన కలెక్టర్ రాహుల్ రాజ్...

**మనోహరాబాద్, ఏప్రిల్ 17 సిరి న్యూస్.**

మెదక్ జిల్లా మనోహరాబాద్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి లచట్టం రెవిన్యూ అవగాహన సదస్సు లో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వీడియో కాన్ఫరెన్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సదస్సుకు హాజరైన రైతులకు భూ భారతి చట్టం యొక్క విది విధానాలపై రైతులకు, భూ లబ్ధి దారులకు సుదీర్ఘంగా వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి నూతన చట్టం భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి దోహదం చేస్తుం దని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఈ సదస్సులలో కలెక్టర్ భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు హితవు పలికారు. అనంతరం భూలబ్ధిదారుల సమస్యలపై సమాధానాల ద్వారా నివృత్తి చేశారు. ఈకార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి , తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎండిఓ కృష్ణమూర్తి, మండల ప్రత్యేక అధికారి, పి ఆర్ ఈ ఈ. రసింహులు, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## సోనియా, రాహుల్ గాంధీల పై అక్రమ కేసులు ఖండిస్తున్నాం

**నర్సాపూర్, ఏప్రిల్ 17 (సిరి న్యూస్)**



నర్సాపూర్ నియోజకవర్గ పట్టణంలో నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చార్జ్ షీట్లు నమోదు చేయడాన్ని ఖండిస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మరియు నియోజకవర్గ ఇంచార్జ్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల భారతదేశ వ్యాప్తంగా పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక ఈడి పేరుతో దేశంలో ఉన్న అనేక పార్టీలను భయభ్రాంతులకు గురి చేసి బీజేపీ పార్టీ పబ్బం గడుపుకునే పరిస్థితి ఉందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఉంటే ఈ దేశం లో రాజకీయంగా మనుగడ ఉండదనే విషయం తెలిసి సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్ట డం జరిగిందని, మా నాయకుల జోలికి వస్తె వదిలే ప్రసక్తే లేదని అన్నారు.మోడీ మతోన్మాద శక్తుల తో ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని రాహుల్ గాంధీ ని ప్రజాస్వామ్యాన్ని రక్షించి రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని కాంగ్రెస్ పార్టీ నాయక పిలుపుమేరకు గ్రావ ాలలో,పల్లెలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే కార్యక్రమంతో ముందుకెళ్తున్నాము అన్నారు. రాబోయే రోజులలో మోడీకి అమిత్ షాకు బుద్ధి చెపుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ గుప్త, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, మాజీ ఎంపీపీలు లలిత నర్సింగ్, శ్రీనివాస్ గౌడ్, రస్తుంపేట్ మాజీ ఎంపిటిసి అశోక్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు, నర్సాపూర్ మండల అధ్యక్షుడు మల్లేష్, లలిత నర్సింగ్, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రషీద్, నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చర్ల సందీప్, నర్సాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్,మనిదిప్, నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నర్సాపూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్, మోహన్ దాస్ గౌడ్, శివ్వంపేట్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మన్నే శ్రీనివాస్, మల్లేష్ యాదవ్,మహేష్, సందీప్,నగేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

### కూచారం కేజీబీవీని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**మనోహరాబాద్, ఏప్రిల్ 17 సిరి న్యూస్.**



మనోహరాబాద్ మండలం కూచారం కేజీబీవీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ వసతి గృహాలు, గురుకులాలలో పరిశుభ్రంగా ఉండటంతోపాటు విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు క్వాలిటీ విద్య అందేలా చూడడంతో పాటు భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. కేజీబీవీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో వంట గదులు, వాష్ రూం లలో పరిశుభ్రతను పరిశీలించారు. స్టోర్ రూం ను , స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. విద్యార్థినిలతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. విద్యార్థినిలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మినరల్ వాటర్ అందుబాటులో ఉందా.. మెను ప్రకారం భోజనం వడ్డిస్తున్నారా..అంటూ ప్రశ్నించారు. విద్యార్థినుల సానుకూల సమాధానం వ్యక్తం చేయడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల కేర్ తీసుకోవడం జరుగుతుందని విద్యార్థినిలకు మెనూ ప్రకారం రుచి, సుచికరమైన భోజనం అందుతుందన్నారు. నాణ్యమైన గుణాత్మక విద్య అందించి విద్యార్థినులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని చెప్పారు. కలెక్టర్ వెంట తూప్రాన్ ఆర్ డి వో జయచంద్ర రెడ్డి,, స్థానిక తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి,పాల్గొన్నారు.

## పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరి

**కౌడిపల్లి ఏప్రిల్ 18 సిరి న్యూస్**



పాడి రైతులు తమ పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరిగా ఇప్పించాలని మెదక్ జిల్లా ఇంచార్జి పశువైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య అన్నారు. కౌడిపల్లి మండలంలోని దేవులపల్లి గ్రామంలో గురువారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేసినట్లు కౌడిపల్లి మండల పశువైద్యదికారి డాక్టర్ పర్వీన్ పాతిమ అన్నారు.ఈ కార్యమాన్ని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య ఆకస్మిక తనిఖీ చేసి వ్యాకిన్ కూల్, రిజిస్టర్ పరిశీలించారు.డాక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ పాడి రైతులు తమ గేదెలు,ఆవులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరి ఇప్పించి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. జాతీయ పశువ్యాధుల నివారణలో భాగంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఇస్తున్నట్లు ఆయన అన్నారు.ఈ కార్యక్రమాన్ని ఏప్రిల్ 15వ తేదీన మొదలైంది. మే 14 తో ముగుస్తుందని తెలిపారు.అనంతరం దేవులపల్లి లోని పశువుల నీటి తొట్టిలను పరిశిలించారు.వాటిని ఎప్పటికప్పుడు శుభ్ర పరుస్తూ పశువులకు మంచి నీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి పశువైద్యదికారిని డాక్టర్ పర్వీన్ పాతిమ, జెవివో సుదర్శన్ పాని,వెటర్నరీ అసిస్టెంట్ చెన్నయ్య,పాల్గొన్నారు

## గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయాలి

**రామాయంపేట ఏప్రిల్ 17 (సిరి న్యూస్)**




సుమారు 39 ఏండ్ల కింద లైబ్రరీ ఏర్పాటు చేసింద్రు.ప్రస్తుతం లైబ్రరీ లో ఎలాంటి వసతులు లేవు. చదువుకోడానికి కామారెడ్డి, మెదక్ వెళ్తున్నరు..గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసినట్టయితే రామాయంపేట మండల ప్రధాన కేంద్రంగా ఉండే లైబ్రరీ కి చుట్టు పక్కన ఉన్న మండలాల నుండి నిరుద్యోగ యువతి, యువకులకు ఉపయోగం ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసే పోటి పరీక్షలకు ప్రయత్నించే నిరుద్యోగ యువతి యువకులకు యిక్కడ పోటీ పరీక్షలకు సిద్ధం అవటానికి అవకాశం ఉంది. గతం లో అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ సుహాసిని రెడ్డి పర్యటించి నా పరిస్థితి అట్లాగే ఉంది.అధునాతన లైబ్రరీ ఏర్పాటు చేస్తే ఎస్సీ,ఎస్టీ,మైనార్ మైనారిటీ, పేద, మధ్య తరగతి యువతీ యువకుల కుటుంబాలకు మేలు జరుగుతుంది. జిల్లా కలెక్టర్ ప్రభుత్వం స్పందించాలని సమస్యను పరిష్కరించాలని స్థానిక నిరుద్యోగ యువకులు కోరుతున్నారు.